కావలి టీడీపీ కార్యాలయం వద్ద జన జాతర

విశాలాంధ్ర - కావలి : స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద జన జాతరను తలపిస్తుంది. కావలి ఎమ్మెల్యే గా కావ్య క్రిష్ణారెడ్డి గెలుపొందటంతో ఆదివారం సైతం టీడీపీ కార్యాలయం, ఎమ్మెల్యే నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. 72 ఏళ్ల కావలి చరిత్ర ను తిరగరాస్తూ 30,948 ఓట్ల మెజారిటీతో గెలుపొందటంతో తెలుగు తమ్ముళ్లు, అభిమానులతో పాటు పెద్ద ఎత్తున అధికారులు, ప్రజలు సైతం విచ్చేస్తుండటంతో ఆయన నివాసం, కార్యాలయం కిక్కిరిసిపోతుంది. బొకేలు అందజేస్తూ, శాలువా లతో సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కావలి అభివృద్ధి కావ్య తోనే సాధ్యమని, కావలి ని కాపు కాసే నాయకుడు కావ్య క్రిష్ణారెడ్డి అని విచ్చేసిన ప్రజలు అంటున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తనపై చూపుతున్న ఆప్యాయతకు ధన్యవాదములు తెలియజేశారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 10, జూన్ - 2024 4 పేజీలు

రామోజీరావుకు నివాళులు అర్పించిన జర్నలిస్టులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:రాష్ట్ర రాజకీయాలను శాసించిన వ్యక్తి రామోజీరావు అని జర్నలిస్ట్ నాయకులుఐ మల్లికార్జున్,మురళి తెలిపారు. ఆదివారం నెల్లూరు జర్నలిస్టు భవన్లోఏర్పాటుచేసినరామోజీరావుసంతాపసభనునిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరామోజీరావు మరణం తీరని లోటు అంటూ నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ నందు రామోజీ రావుకుఘన నివాళులుఅర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను శాసించిన వ్యక్తి రామోజీరావు అన్నారు. తెలుగు రాష్ట్రాలకు పత్రికా రంగంలో రామోజీరావు ఎనలేని పాత్ర పోషించారు.తెలుగులోనే కాదు, దేశ పత్రిక రంగంలోఓకొత్తఒరవడిసృష్టించి, భావితరాలప్రతినిధులకు మార్గదర్శిగానిలిచారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పై కార్యక్రమంలో మురళి, మల్లికార్జున, భరత్, నరేష్, ప్రవీణ్, మనోజ్ ,ప్రకాష్, రోహిత్,సురేంద్ర,శంకర్, పెంచలయ్య, పోలయ్య, రాజా,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కార వేదిక ఎస్టీయూ

ఘనంగా 78వ ఎస్టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ఎస్టియు78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నెల్లూరుసంతపేటలో ఎస్టియు జిల్లాకార్యాలయంలో జిల్లాఅధ్యక్షులువైఅశోక్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం దాదాపుగా ఎనిమిది దశాబ్దాలుగా ఎందరో త్యాగ మూర్తులుతనప్రాణాలను పణంగా పెట్టిఅమరులైన షాబుద్ధిన్ గహరియా,ముగ్దుం మొహియుద్దీన్, వీణావిజయరామరాజు,పివి రాఘవాచారి, పెన్నా శ్రీరామమూర్తి, దంతులూరి సత్యనారాయణరాజు, అప్పర శ్యాంసుందర్రావు,కిన్నెరనాగముని మహనీయులు త్యాగ ఫలాలునేటిఉపాధ్యాయలో కానికి అందించిన సౌకర్యాలు అని అన్నారు జిల్లా కార్యదర్శి జి.రాజమనోహర్మాట్లాడుతూ ఈ ప్రభుత్వమేనా ఉపాధ్యాయ ఉద్యోగుల కార్మికుల కర్షకుల వ్యతిరేకంగా విధానాల అవలంబిస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పే అందుకు నిదర్శనంఅన్నారు.కనుక నేడుఅధి కారంచేపట్ట బోతున్నటు వంటిపాలకులు ఈవిషయాలనుదృష్టిలో పెట్టుకొని ప్రజారాజ్యక మైనటువంటిపాలన అందించాలనిఉద్యోగులసమస్యలపైతక్షణంస్పందిస్తాసమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి కె నరసింహం మాట్లాడుతూ జూన్9,1947లో ప్రభుత్వ గుర్తింపు పొంది ఉపాధ్యాయుల సమస్యల పట్ల, విద్యాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్న సంఘంరాష్ట్రోపాధ్యాయ సంఘం. ఈ సంఘం నేటికీ 77 వసంతాలు పూర్తిచేసుకొని 78వవసంతంలోకిఅడుగుపెట్టినదని, పాఠశాలలు పునః ప్రారంభమైనతర్వాతఅన్ని మండలాలలోఎస్టీయూసభ్యత్వాలుపూర్తి చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని అన్నారు. అలాగే ఏ ప్రభుత్వమైనా నిరంకుశ, నియంతృత్వ,ఒంటెద్దుపోకడలుఉద్యోగ ఉపాధ్యాయ, ప్రజా వ్యతిరేక,కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ఏమి జరుగుతుందో 2024 ఎన్నికలు నిదర్శనమని,కనుకనేడుఅధికారంచేపట్టబోయేపాలకులు ప్రజా,కార్మిక,కర్షకులకుఅనుకూలంగాఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేయటంజరిగినది. ఈ కార్యక్రమంలో ఏవీరస్వామి ఎన్ వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి, సిహెచ్ ప్రశాంత్ కుమార్, డివెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు సిటీ ఎమ్మెల్యే నారాయణ కృతజ్ఞతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేసిన ఆయా డివిజన్లనేతలకు నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో నగర నియోజకవర్గ పరిధిలో నిర్ధారించిన టార్గెట్ మేరకు ఫలితాలను సాధించిన డివిజన్ల నేతల ఇళ్లకుఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా వెళ్లి కృతజ్ఞతలు తెలియజేశారు. తానెప్పుడుగా అండగాఉంటానని నారాయణహామీ ఇచ్చారు.ఎన్నికలసమయంలో ఆయా డివిజన్ల నుంచి అత్యధికమెజార్టీఇచ్చినందుకు ధన్యవాదాలుచెప్పారు.తన విజయానికిఅహర్నిశలు పని చేసి అత్యధిక మెజార్టీ వచ్చేలా క్షేత్రస్థాయి నుంచి పని చేసిన నాయకులను అన్నీ విధాలా ఆదుకునేందుకు తామెప్పుడు ముందుంటామనితెలియజేశారు.అందుకు సంక్షేమనిధి ద్వారా చేయూతనందిస్తున్నట్లు చెప్పారు. నాయకులకు ఏ అవసరం వచ్చినా స్వయంగా తనను సంప్రదించవచ్చని నారాయణ భరోసా ఇచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఆవిర్భవించిన తెలుగు దేశంపార్టీలో అగ్రనాయకులతో పాటు సామాన్యకార్యకర్తలకు, ప్రజలకు సమప్రాధాన్యత ఉంటుందన్నారు. తన గెలుపులో నేతలు, కార్యకర్తల శ్రమ ఎంతో ఉందని వారిని ప్రశంసించారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలోఆటోవర్కర్స్ యూనియన్ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరులో ఏఐటియుసి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ఆటో వర్కర్స్ యూనియన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ తెలిపారు. ఆదివారంసంతపేట సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో కార్మిక సంఘం ఏర్పడిందని ఈ సంఘానికి తాత్కాలికంగా ముగ్గురితో ఒక కన్వీనింగ్ బాడీ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకు సభ్యత్వము పూర్తిచేసి జిల్లా స్థాయిలో నగర స్థాయిలో పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని శంకర్ కిషోర్ తెలిపారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏఐటియుసికి అనుబంధంగా ఏర్పడిన ఆటో యూనియన్ కు భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా సమితి పూర్తి సహాయ సహకారాలు అన్నదండలు ఉంటాయని యూనియన్ పరంగామీ సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ తో పాటు భారత కమ్యూనిస్టు పార్టీ కూడా మీకు అండగా

నిలుస్తుందనిఅన్నారు.రాష్ట్రంలోరవాణా సంబంధించిన యూనియన్లలో చేస్తున్నఆటో వర్కర్ యూనియన్ అతిపెద్ద యూనియన్ అని తెలిపారు ఆటోవాళ్ళ సమస్యలుపరిష్కరించే ఎందుకు ఏఐటీయూసీ ముందుగా ఉంటాది అని ఆటో యూనియన్ వాళ్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అదేవిధంగానగరంలోని ముఖ్యమైనప్రాంతాలలోఆటోపార్కింగ్ కుప్రభుత్వం స్థలం కేటాయించాలని,ప్రభుత్వం విడుదల చేసిన జీవోనెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని రద్దు చేయాలని ఎందుకంటేపెరిగే పెట్రోల్, డీజిల్ కొని గవర్నమెంట్ కి ఎక్కువ

వాత్సల్య ఆశ్రమంవిద్యార్థినీ విద్యార్థు కు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:జనహిత వాత్సల్య ఆశ్రమంలో విద్యనభ్యసిస్తూమంచి మార్కులు సాధించిన18 మంది విద్యార్థినీవిద్యార్థులను అభినందించడంతోపాటు ఒక్కొక్క విద్యార్థికి రూ.1000ు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది, కార్యక్రమంను ఉద్దేశించి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ 10 మంది విద్యార్థులకు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ అధికారి బాలకృష్ణారెడ్డి ,ఇద్దరు విద్యార్థులకు సబ్ ట్రెజరీ అధికారి రమణ రావు ,ఒక విద్యార్థికి కమల్ కిరణ్ ఏఓ , ఇద్దరు విద్యార్థులకు పబ్లిక్ హెల్త్ నర్స్ సక్కుబాయమ్మ , 3 ముగ్గురు విద్యార్థులకు హెల్త్ సూపర్వైజర్ వసంత మంచి మార్కులుసాధించిన వాత్సల్యవిద్యార్థినివిద్యార్థులకుప్రోత్సాహకబహుమతులుఅందజేయడం జరిగింది. పిల్లలందరికీ స్నాక్స్ కల్పం శ్రీనివాసులు అందజేయడం జరిగింది అని తల్లిదండ్రులేని బిడ్డలనుప్రోత్సహిస్తూ వాళ్ళవిద్యాభివృద్ధిలో సహాయంచేస్తున్న దాతలు అందరినిఅభినందించడం జరిగింది, అనంతరం గూడూరు సబ్ ట్రెజరీ అధికారి ఎస్కే మక్సూద్ రూ.5000తో ప్రొవిజన్స్ అందజేయడంజరిగింది,2000 స్నాక్స్‌ను ఫార్మసీ ఆఫీసర్ బాను రేఖ అందజేయడం జరిగింది, వాత్సల్య ఆశ్రమం భారతీయ విద్యా వికాస్ స్కూల్ అధ్యాపకులను ఆశ్రమ నిర్వాహకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు సేవలు కొనియాడటంతో పాటు వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా టీం నిర్వాహకులు పరిమళ, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు ఖాదర్ మస్తాన్ , ఆశ్రమచార్టెడ్ అకౌంటెంట్ దుర్గాప్రసాద్,సాఫ్ట్వేర్ ఇంజనీర్ వెంకటసాయికళ్యాణ్తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలోఆటోవర్కర్స్ యూనియన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)
శాతం పన్ను చెల్లిస్తున్న ఆటో వర్కర్లని ఆదుకోవాలని ఒక నెల్లూరు జిల్లాలోనే 32 వేల ఆటోలుఉన్నాయిఆటోరవాణా గాని ఆగిపోతే సాధారణ ప్రజా జీవనంలోచాలావరకు ఆగిపోతాయిఎందుకంటేకొన్నిప్రాంతంలోఆర్టిసి బస్సులు తిరిగిన నష్టం వస్తుందని ఆర్టీసీ వారు ఆ ప్రాంతాలలో బస్సులు నడపటం నిలిపివేశారు. దీనితో ఆ ప్రాంతాలలోని ప్రజలకు ఆటోలోనే ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం కార్మికులకు ఎటువంటి సంక్షేమాన్ని అందించలేదని కనుక ఈ రోజు అధికారం చేపట్టబోయే నూతన ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అనిదామా అంకయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ షానవాజ్ సయ్యద్ సర్దార్ పాల్గొన్నారు. నూతనకమిటీకి కన్వీనర్ గా బి.నాగరాజుని ముగ్గురు సభ్యులతో కలిపి ఎన్నుకోవడం జరిగింది.

తెలుగు దేశం పార్టీ విజయభేరి సంబరాలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలం లోని గోనుపల్లి పంచాయతీ లోని రాంకూరు గ్రామంలో గ్రామ స్థానిక టిడిపి అధ్యక్షులు నాగ గోవ ర్ధన్ రెడ్డి అద్వార్యాన మాజీ ఎఎంసి చెర్మన్ కండె రమణయ్య,నాగా శివా రెడ్డి,గాదిరెడ్డి ఓంకార్ రెడ్డి,నాగా భాస్కర్ రెడ్డి,గోనుపల్లి మాజీ సర్పం చ్ యగిటిల నరిసింహరావు,ఈగ రాజారెడ్డి,తుమ్మల మల్లికార్జున రెడ్డి,యూనిట్ ఇంచార్జీ వడ్డిపల్లి సింహాద్రి లతో వెంకటగిరి నియోజక వర్గ ఎంఎల్ఏ కురు గొండ్ల రామకృ ష్ణ 3 వసారిఎంఎల్ఏ గెలుపొందిన శుభ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి రాష్ట్ర ముఖ్య మంత్రి గా గెలుపొంది న శుభ సంద ర్భంగా భారీ కేక్ కట్ చేసి, ఒకరినో కరు తినిపించు కోన్నారు మెరుమె ట్లు గొలిపె బాణసంచా లతో తీన్ మార్ వాయిద్యాలతో యువత కెరింత లతో,స్థానిక నాయకులు కార్యకర్తలతో,గ్రామ ప్రజలతోఉత్సా హంగా సంబరాలు జరుపుకోన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరికి శుభాకాంక్షలు తెలిపిన ముచ్చు వేణు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆదివారం తెలుగుదేశం పార్టీ కందుకూరుపట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ 20 .సంవత్సరాల తర్వాత పార్టీ కందుకూరులో అఖండ విజయం సాధించడం ఆనందదాయకమైన విషయం అన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావును గజ పూలమాలతో, శాలువాతో ముచ్చు వేణు ఘనంగా సత్కరించారు.

ఆత్మకూరులో దేశం నాయకుల సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులుగా ఘన విజయం సాధించడంతో వారి గెలుపును పురస్కరించుకొని పట్టణ తెలుగుదేశం నేతలతో కలిసి ఆత్మకూరు పట్టణ ప్రధాన వీధిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించిన ఆత్మకూరు ఆర్యవైశ్యులు.. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యు పట్టణ వైస్ ప్రెసిడెంట్ మెంటా శ్రీనివాసులు, డి .సురేష్ బాబు బాబు, పరిటాల సత్యం, గ్రంధి. వెంకటేశ్వర్లు, .కిరణ్, పి.రాము, కే సురేష్, బి వాసు, పి.శరత్, రవిచంద్ర జి. శివ ఇతర ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు.. వీరితో పాటు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి రాష్ట్ర మహిళా నేత పులిమి శైలజ రెడ్డి ,టిడిపి నేత చల్ల.రవి వెంకటసుబ్బయ్య, పిడికేటి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

నేడు పొణకా కనకమ్మ జయంతి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నెల్లూరుజిల్లాకుచెందినస్వాతంత్ర్యసమర యోధురాలు,స్త్రీ విద్యా వ్యాప్తికి కృషిచేసిన పొణకా కనకమ్మ1892 జూన్ 10నజన్మించారు. టిపిగూడూరు మండలం పోట్లపూడి ఆమె స్వగ్రామం.ఆమె భర్త పొణకా సుబ్బరామిరెడ్డి. బాల్యం నుంచే సేవాభావాలుకలిగినఆమెకలరా,జ్వరాలతోమంచంపట్టినవారికి మందులు,తాగడానికి గంజి అందజేసితనసేవాగుణాన్ని చాట చెప్పింది. పల్లెపాడుపినాకినిఆశ్రమం పొణకాకనకమ్మపల్లె పాడులో నిపినాకిని సత్యాగ్రహ ఆశ్రమానికి 13 ఎకరాలు భూమి కొనుగోలు చేసి ఇచ్చారు. 1921లో మహాత్మా గాంధీనికనకమ్మ దంపతులు పల్లెపాడుఆశ్రమానికితీసుకువెళ్లారు.ఆ క్రమంలోనే తన ఒంటి మీద ఉన్న నగలను ఆశ్రమానికివిరాళంగామహాత్ముడికి అందజేసింది. కస్తూరిదేవి విద్యాలయం ఏర్పాటు... బాలికల కోసం ఆమె1923లో కస్తూరిదేవి విద్యాలయాన్ని ప్రారంభించారు. ఈ విద్యాలయ భవన నిర్మాణానికి 1929 మే 12న మహాత్మా గాంధీ శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి నాటి బ్రిటిష్ ప్రభుత్వంపై ఆధారపడక నాటకాల ప్రదర్శనల ద్వారా నిధులు సేకరించారు. జాతీయ కాంగ్రెస్ సభ్యత్వాన్ని పొందిన తొలి ఆంధ్ర మహిళ కనకమ్మ కావడం విశేషం. విదేశీ వస్త్ర బహిష్కరణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమాలలో అరెస్ట్ కాబడి జైలు జీవితం గడిపారు. జిల్లాలో జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. జమీన్ రైతు వారపత్రిక స్థాపించారు. పలు

పత్రికలకు కవితలు, పద్యాలు, వ్యాసాలు కూడా రాసేవారు. జీవిత చివరి దశలోఆధ్యాత్మిక బాట పట్టి అన్నారెడ్డి పాలెం లోని రామయోగి ఆశ్రమం, అరుణాచలం రమణ మహర్షి ఆశ్రమంలో కొంతకాలంగడిపారు.1963 సెప్టెంబర్ 15న అనారోగ్యంతో కన్నుమూశారు.

వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై ఉక్కుపాదం

పరిశ్రమల కోసం రైతుల దగ్గర సేకరించిన భూమిని ఆ క్రమిస్తారా

వైసీపీ అక్రమాలకు సహకరించిన అధికారుల్ని వదిలి పెట్టను

ఎవడబ్బ సొమ్మని దోచుకొంటున్నారు

తప్పుచేసినోడిపై ఎంక్వైరీ వేపిస్తా..ఏఒక్కడినీ వదలను జాగ్రత్త.

ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,మాజీ ఎమ్మెల్లే చింతల రామచంద్రా రెడ్డి,వారి అనుచరులు చేసిన భూ ఆక్రమణలు,అక్రమ ఇసుక,మట్టి, తరలింపు, అక్రమ రిజిస్ట్రేషన్ లు,సహజ వనరుల్ని దోచుకొన్న వారు, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఆయన పీలేరు నియోజకవర్గంకలికిరి మండలం ఆయన స్వగ్రామం నగిరిపల్లె లో మీడియా సమావేశం నిర్వహిం చారు.ఆయన మాట్లాడుతూ పీలేరు శివారుల్లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగులు, కార్మికులు,యువత, ఉపాది కోసం వందల ఎకరాల భూమి పరిశ్రమలు నిర్మించడానికి రైతుల దగ్గర భూములు సేకరించారని,2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీలేరు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్ని ఎవడబ్బ సొత్తని దొరికిన కాడికి దోచుకొంటున్నారని దుయ్యబట్టారు.సంబంధిత అధికారులతో ఇంక్వైరీ వేపిస్తా అందరికి లాగుతా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూమి ఒక్క జాన కుడా వదలకుండా నూతనంగా ఏర్పడబోయే టీడీపీ ప్రభుత్వ ఆధీనంలో పెట్టి పేదలకు, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగ పడేలా చేస్తానని పెద్దఎత్తున ప్రతిపక్ష పార్టీ నాయకులపై విమర్శలు గుప్పించారు.ఈ నెల12న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం తర్వాత పీలేరు నియోజకవర్గ పరిధిలో జరిగిన అక్రమాల్ని వెలికితీసి అందరిపై గట్టిచర్యలు తీసుకొంటా మని మీడియా కు వివరించారు.పీలేరు నియో జకవర్గంలో టీడీపీ,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, మహిళలు, అనుబంధ సంఘాలు ఎన్నికల్లో సహకరించి ఓట్లు వేసి నియోజక వర్గంలో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిపారు. మీకు మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా ప్రతిఒక్కరి సమస్య కు పరిష్కార మార్గం చూపుతాననికృతజ్ఞతలుతెలియ జేశారు.

ఘనంగా ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి :ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మదనపల్లె పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ టి.వి. రెడ్డి స్మారక యస్. టి.యూ భవన్ నందు ప్రెసిడెంట్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఎస్‌టియు నేతలు సమావేశమై సంఘ పతాక ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు ఆర్‌వి. రమణ, కడియాల మురళి, కె. సుబ్బారెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గుట్టుంకొండ నరసింహులు, బాచే లక్ష్మీపతి, బి.భూపతి, బి.మోహన్, రెడ్డెప్పరెడ్డి, జయ రామిరెడ్డి, బాలకృష్ణ, కేవి. రమణ, శివశంకర్ రెడ్డి, మదనపల్లె అర్బన్ నాయకులు వి. శ్రీనివాసులు, హరిప్రసాద్, ఖాజావలి, సమీఉద్దీన్, హరిబాబు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనంకు పెనుశిల లక్ష్మీ నరసింహుని ఆశీస్సులు

విశాలాంధ్ర -రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైనపెంచలకోన దేవస్థాన డి సి మరియు కార్యనిర్వాహక కార్యదర్శి కలసిన పెంచలకోన దేవస్థానం అర్చ కులు ఆత్మకూరు ఎంఎల్ఏ ఆనం ను అయిన నివాసంలో కలిసి ఆశ్వీరదించారు.ఆనంను శాలువాతో సత్క రించి. పుష్ప గుచ్ఛం అందజేసిన వీర్ల సోమయ్య.ఈఓ సాగర్ బాబు. ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూ రు లోని ఆయన నివాసంలో పెంచల కోన దేవస్థానం మాజీ ధర్మకర్త వీర్ల సోమయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెంచలకోన దేవస్థానం ఈఓ సాగర్ బాబు,ఆలయ ప్రధాన అర్చకులు సీతారమయ్యా, ఆలయ అధికారుల తో కలసి ఆనం రామనారాయణరెడ్డి కలసి ఆయన నివాసంలో ఆలయ అర్చకులు వేద ఆశ్వీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాలు అందజేశా రు.

పవన్ కళ్యాణ్, చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లడం ఖాయం

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలంలోని గోవిందరాజుపురం నందు ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నరేంద్ర మోడీ కి, చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ దేశం కోసం నరేంద్ర మోడీ, రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్తు కోసం ప్రధాన పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం దశ దిశ మారబోతుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ కూడా మంచి మెజార్టీతో ఎన్డీఏ అభ్యర్థులందరినీ గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, పవన్ కళ్యాణ్ ని మంచి మెజార్టీతో గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు, సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తోనే సాధ్యం. అదేవిధంగా రాష్ట్రం గాడిలో పడాలంటే, అభివృద్ధి చెందాలంటే, రాజధాని నిర్మాణం కావాలంటే, పోలవరం ప్రాజెక్టు పూర్తి అవ్వాలంటే, రాష్ట్రానికి కంపెనీలు రావాలంటే, యువతకు ఉద్యోగ అవకాశాలు కలగాలంటే ఒక ఎన్డీఏ కూటమితోనే సాధ్యం. కాబట్టి రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామన్నారు.ఈ కార్యక్రమంలో మనుబోలు మండల అధ్యక్షుడు ప్రసాద్, కంటే సుధాకర్, పవన్, కోటి, సుబ్రహ్మణ్యం, శ్రీహరి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి గెలుపుతో ఆలయాల్లో, చర్చిల్లో ప్రార్థనలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :సర్వేపల్లి నియోజకవర్గంలో మూడవసారి గెలిచి సర్వేపల్లి చరిత్రను తిరగరాసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపుతో ఆయన మరింత అభివృద్ధి చెందాలంటూ, ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటూ ఆలయాల్లో, చర్చిల్లో ఆదివారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బ్రహ్మదేవం లోని పెద్దగూడెం ఆలయంలో ఆ పంచాయతీ ఆ గ్రామ నాయకులు 101 కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు సతీష్ నాయుడు, అలిముత్తు, మాజీ ఎంపీపీ. దీనయ్య, తిపాటి సురేష్, మేకల శివ శంకర్, పసుపులేటి శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని మధుర నగర్ గెలీలియో చర్చిలో సర్వేపల్లి నియోజకవర్గం మత్స్య కార్మికుల సంఘం నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో మూడవ పర్యాయం గెలిచి సరిదేపల్లి చరిత్ర అక్కయ్య గారు ఏడుకొండలు తెలిపారు. ఆయన మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు.

విజయవంతమైన దేవాంగ సంక్షేమ సంఘం

విశాలాంధ్ర- మనుబోలు: నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం గ్రామ దర్శనం ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్న దేవాంగ గ్రామ సందర్శనం కార్యక్రమం మనుబోలు గ్రామంలోని మనుబోలమ్మ గుడిలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు విచ్చేశారు. మరియు మనుబోలు గ్రామ దేవాంగ కుటుంబాల వారందరూ హాజరయ్యారు.ఈ సమావేశానికి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సజ్జ వెంకట సురేష్, అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని దేవాంగ సోదరులందరూ ఐక్యత భావంతో కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు, మన కులవృత్తి అయిన చేనేత పరిశ్రమ కు సరైన ప్రోత్సాహం లేనందున మనకు సంబంధించిన మన పిల్లలను విద్య పట్ల ఆకర్షితం చేసి ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకునే విధంగా మనం తయారు చేయాల్సిన అవసరము ఉన్నదని తెలియజేశారు, ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య గారు మాట్లాడుతూ జిల్లా సంఘం చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలు అంతిమయాత్ర పథకం విద్యా వికాసం ప్రతిభా పురస్కారములు అవార్డుల గురించి కూలంకుషంగా అందరికీ వివరించారు.కోశాధికారి కొండా మాధవయ్య గారు మాట్లాడుతూ జిల్లా సంఘం చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు,మరియు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మధిర వెంకటసుబ్బయ్య, కళ్యాణ విభాగం అధ్యక్షుడు మాదన ఉదయభాస్కర్, న్యాయవి భాగం కార్యదర్శి బైన వీరస్వామి ,చేనేత విభాగం కార్యదర్శి పము జుల సురేష్, మరియు మనుబోలు గ్రామ దేవంగ సోదరులు ఈసీ మెంబర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నెల్లూరుశివాజి సెంటర్ లో బీజేపీ సంబరాలు



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మూడవపర్యాయందేశప్రధానిగానరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడంతో నెల్లూరు నగరంలో శివాజీ సెంటర్లో బిజెపి నాయకులు సంబరాలుచేశారు.ఈసందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చారు.తదుపరి మిఠాయిలు పంచుకొనినరేంద్రమోడీ నేతృత్వంలోభారతదేశంమరోమారుఅభివృద్ధిపథంలోనడుస్తోందనిఈ సందర్భంగావారు అన్నారు.

ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారం పట్ల హర్షం: బీజేపి జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు: ప్రపంచ దేశాల్లోనే ఎవరికి సాధ్యం కానీ అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసి భారతదేశ చరిత్రలో వరుసగా మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయతున్న నరేంద్ర మోడీ కి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ బీజేపీ జిల్లా నేత బోలాశీను. తెలియజేస్తున్నారు. తినడానికి తిండి లేకున్న.. కుటుంబం క్లిష్టపరిస్థితిలోనున్న ఎ నాయకుడిని సహాయం అడగని కార్యకర్తలు బీజేపీ కార్యకర్తలు దేశమే కోసము ధర్మం కోసము పని చేస్తున్నారన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కంప్యూటర్లు అందజేత

విశాలాంధ్ర -మర్రిపాడు : ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదివి 550 పైన మార్కులు సాధించిన నెల్లూరు జిల్లాలోని 600 మంది పైగా విద్యార్థులకు ప్రోత్సాహకంగా చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్ర శేఖర్ సొంత నిధులతో కంప్యూటర్లు అందజేస్తున్నారు.ఇప్పటివరకు 300 మంది విద్యార్థులకు కంప్యూటర్లు అందజేశారు.మిగిలిన వారికి త్వరలో అందజేయనున్నారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చంద్ర కంప్యూటర్స్ అధినేత చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ సంస్థ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతిభను ప్రోత్సహించి, విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటలో తమ సహ కారాన్ని అందజేయాలనే సదుద్దేశంతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తున్నామని అన్నారు.ఆదివారం జరిగిన కంప్యూటర్ల బహూకరణ కార్యక్రమంలో కంప్యూటర్ అందుకున్న మర్రి పాడు మండలం చుంచులూరు గ్రామానికి చెందిన కలిశెట్టి జ్ఞాపిక తండ్రి రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి పెద్ద మొత్తంలో నగదు ఖర్చు చేసి చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్రశేఖర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమం ఎంతో నిరుపమానమైనదని,మంచి సదుద్దేశంతో వారు అందజేసిన కంప్యూ టర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చంద్ర కంప్యూటర్ వరల్డ్ సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు గడ్డ పై పసుపు జెండా పాతిన ఘనత ఇంటూరిదే..

కందుకూరు నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు షేక్.మున్నా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరి దాదాపు రెండు దశాబ్దాలు అయినది పార్టీ క్లిష్టమైన పరిస్థితుల్లో ఇంచార్జిగా ఇంటూరి నాగేశ్వర రావు చేపట్టిన నాటి నుండి కార్యకర్తలను, పార్టీలోని వివిధ అనుబంధ సంఘం నాయకులను మరియు సీనియర్ నేతలను అందరిని కలుపుకొని ఏక తాటిపైకి తీసుకోని వచ్చి ప్రతి కార్యకర్త సమస్య తన సమస్యగా తీసుకొని అక్కున చేర్చుకొని తద్వారా నియోజకవర్గంలో సైకిల్ ను పరుగెత్తిచ్చారు.సోషల్ మీడియా వేదిక ఐటీడీపీ ద్వారా ఇంటూరి నాగేశ్వరావు తెలుగుదేశం పార్టీ తరుపున చేసే ప్రతి కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ ఇంటూరి నాగేశ్వరరావు ని.. అలాగే పార్టీ విజయంలో మాకు అప్పజెప్పిన బాధ్యతను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ట్రెండ్ చేయడం జరిగింది . దేశ విదేశాలలో, దేశ నలుమూలల ఉన్న ప్రతి టిడిపి కార్యకర్తలకు ఓటు హక్కు వినియోగించుకోవాలని తద్వారా మన రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా, తనను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చిన ఇంటూరి నాగేశ్వరావు .గత రెండు దశాబ్దాలుగా కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరలేదు...2024 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలలో విజయ దుందుభి మోగించి కందుకూరు గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించి చరిత్ర సృష్టించిన ఘనత ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐ-టీడీపీ అధ్యక్షులు షేక్ మున్న, నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ముళ్ళపాటి మహేష్, నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు రాజశేఖర్, రామకృష్ణ, నియోజవర్గ ఐటిడిపి సెక్రటరీ మోదేపల్లి రమేష్, షేక్ షరీఫ్, కందుకూరు పట్టణ ఐటీడీపి కోఆర్డినేటర్ వలేటి వెంకటేశ్వర్లు, ఉలవపాడు మండల ఐటిడిపి అధ్యక్షులు మట్టేపు సురేంద్ర, వలేటివారిపాలెం మండల ఐ టిడిపి అధ్యక్షులు మేకల.అశోక్, గుడ్లూరు మండల ఐటీడీపీ అధ్యక్షులు దివాకర్ పాల్గొని విజయచిహ్నాం గా ఇంటూరి నాగేశ్వరరావు గారికి చిత్రపటాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..

నాగవరపమ్మకు గణపతి హోమం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం తాళ్లూరు రోడ్డు పక్కన వెలసి ఉన్న శ్రీ నాగవరపమ్మకు ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలపాటి నాగేశ్వరరావు దంపతులు గణపతి హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు చుట్టుపక్కలగ్రామాల నుండి వచ్చిన భక్తులకు శ్రీ వరహాచలం సాయి రామాచారి ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశాడు పై కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

మాతమ్మకు పొంగళ్ళు : బోగోలు మేజర్ పంచాయతీ అరుంధతీయవాడలోని శ్రీ మాతమ్మ తల్లికి ఆదివారం స్థానిక తెలుగుదేశం నాయకుడు కోతల సీనయ్య ఆధ్వర్యంలో పొంగళ్ళ కార్యక్రమం నిర్వహించారు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం అనంతరం కార్యక్రమానికి వచ్చిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు చిలకపాటి వెంకటేశ్వర్లు సీనియర్ తెలుగుదేశం నాయకుడు కనిపినేని నాగరాజు లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు పై కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సముద్ర జీవులరక్షణకైప్రతి ఒక్కరూకృషి చేయాలి :రాజన్ బాబు

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: సముద్ర జీవుల రక్షణకై ప్రతి ఒక్కరూకృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదాని కృష్ణపట్నం పోర్టుసిఓ ఓ రాజన్ బాబు వెల్లడించారు. అధాని కృష్ణపట్నం పోర్టులో ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్టు మెరైన్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర జలాలను కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం మనఅందరిపై ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగా బీచ్ క్లీనింగ్ చేపట్టారు. సముద్ర జలాలు శుభ్రంగా ఉన్నప్పుడే అందులోని జీవరాశుల మనగూడ ఉంటుందని దీంతో పర్యావరణం బాగుండడం తోపాటు మహాసముద్రులు విలువ భావితరాలకు తెలుస్తుందన్నారు. 2008 జూన్ 8న ఐక్యరాజ్యసమితి ప్రపంచ మహాసముద్రాలు దినోత్సవం అధికారికంగాగుర్తించిందన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ రజిత గార్గ్ మహాసముద్రాలు విశిష్టతను

తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ సాహు, గణేష్ శర్మ, వెంకటేష్ భాస్కరన్, ముత్యం జయ రామ్, జునీద్, వివిధ విభాగాలు హెచ్వోడీలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు జోన్ ఆధ్వర్యంలో 78వ ఎస్టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఎస్ టి యు 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కందుకూరు ప్రాంతీయ కార్యాలయంలో కందుకూర్ జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు వై అశోక్ బాబు మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం5 దాదాపుగా ఎనిమిది దశాబ్దాలుగా ఎందరో త్యాగమూర్తులు తన ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన షాబుద్ధిన్ గహరియా, ముగ్ధుం మొహియుద్దీన్ , వీణా విజయరామ రాజు, పివి రాఘవాచారి, పెన్నా శ్రీరామమూర్తి, దంతులూరి సత్యనారా యణరాజు, అప్పర శ్యాంసుందర్రావు, కిన్నెర నాగముని మహనీయులు త్యాగ ఫలాలు నేటి ఉపాధ్యాయ లోకానికి అందించిన సౌకర్యాలు అని మాట్లాడం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్ పి కృష్ణయ్య మాట్లాడుతూ జూన్9,1947లో ప్రభుత్వ గుర్తింపు పొంది ఉపాధ్యాయుల సమస్యల పట్ల, విద్యాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్న సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం. ఈ సంఘం నేటికీ 77 వసంతాలు పూర్తి చేసుకొని 78వ వసంతంలోకి అడుగు పెట్టినదని, పాఠశాలలు పునః ప్రారంభమైన తర్వాత అన్ని మండలాలలో ఎస్టీయూ సభ్యత్వాలు పూర్తి చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని మాట్లాడటం జరిగినది. సీనియర్ నాయకులు మేకల మోహన్ రావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా నిరంకుశ, నియంతృత్వ, ఒంటెద్దు పోకడలు, ఉద్యోగ ఉపాధ్యాయ, ప్రజా వ్యతిరేక, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ఏమి జరుగుతుందో 2024 ఎన్నికలు నిదర్శనమని, ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ ప్రజా ,కార్మిక , కర్షకుల కు అనుకూలంగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేయటం జరిగినది. సీనియర్ నాయకులు ముల్లూరు మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉద్యమాలు ఊపిరిగా, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా పోరాటం చేస్తూ ముందుకు వెళుతుందని మాట్లాడటం జరిగినది. మరో సీనియర్ నాయకులు షేక్ అబిబుల్లా మాట్లాడుతూ నేడు ఉన్న అనేక ఉపాధ్యాయ సంఘాలకు రాష్ట్రోపాధ్యాయ సంఘం పుట్టుకని , ఏ ప్రభుత్వమైనా ఉద్యోగ,ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ఉద్యమాలే శరణ్యమని మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం అధ్యక్షులు షేక్ ఆరిఫ్,వలేటిటివారిపాలెం మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కేపీ జాన్సన్ ,ఎస్కే బాబు ,లింగసముద్రం మండల ప్రధాన కార్యదర్శి

నర్రా రామయ్య మరియు వలేటివారిపాలెం మండల నాయకులు టి తిరుపాలు, సిహెచ్ వేణు, పి శంకరయ్య పాల్గొన్నారు.

కొండాపురంలో గ్రామసింహాల స్వైర విహారం

- వీధి వీధిలో కుక్కలు సంచారం
- భయపడుతున్న పిల్లలు , పెద్దలు
- నియంత్రణ చేయాలంటున్న ప్రజలు

విశాలాంధ్ర-కొండాపురం : మండల కేంద్రమైన కొండాపురంలో గ్రామసింహాలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో శునకాల సంతతి విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారులు, వీధులు, శివారు ప్రాంతాలు అనే తేడా లేకుండా అన్నిచోట్లా కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. మాంసం దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, భోజనం హెూటళ్లు , ఇతర దుకాణాల దగ్గర వీటి తాకిడి మరింత అధికంగా ఉంది. మెయిన్ రోడ్డు, మీసేవ సెంటర్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాలలో వీటి బెడద మరింత ఎక్కువగా ఉంది. కుక్కల భయంతో వీధుల్లో తిరగాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలయితే వీధుల్లో నడవాలంటేనే భయంతో హడలిపోతున్నారు. పిల్లలు బయటికి వెళ్లాలంటే పెద్దల తోడు లేకుండా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి సమయంలోనైతే రోడ్లపై ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా సంచరిస్తూ వచ్చి పోయే వారిని భయపెడుతున్నాయి. దీంతో రాత్రి 9 గంటలు దాటితే తిరగలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. భౌ- భౌ అంటూ గోల చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని సైతం వెంటపడుతున్నాయి. వాహనదారులు అదుపుతప్పి కింద పడి గాయపడుతున్నారు. ఆహారం కోసం ప్రజలపై దాడి చేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలో ప్రవేశించి ఆహార పదార్థాలు నాశనం చేస్తున్నాయి. చిన్నారుల చేతిలోని తినుబండారాలు సైతం పట్టుకు పోతున్నాయి. ఇటీవల కాలంలో కొందరు కుక్క కాటుకు గురై చికిత్స తీసుకొన్నారు. నిత్యం ఎక్కడో ఒకచోట శునకాల దాడిలో ఒకరిద్దరు గాయపడుతూనే ఉన్నారు. అధికారులు మాత్రం వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇలానే వదిలేస్తే మరింత మంది కుక్కల దాడికి గురి అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొండాపురంలో కుక్కలు పట్టాలని ఓవైపు ప్రజలు కోరుకుంటుంటే మరోవైపున ఇతర ప్రాంతాల నుంచి కుక్కలను వాహనాలలో తీసుకువచ్చి గ్రామ శివారులలో వదిలి వెళుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. కుక్క కరిస్తే వచ్చే వ్యాధి రేబిస్. ఈ వైరస్ సోకిన కుక్కలు కరిస్తే రేబిస్ సోకుతుంది. దీనికి టీకా తీసుకోకపోతే పక్షవాతం, కోమా, చివరకు మరణం వరకు వెళ్లే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. కుక్క కరిచినప్పుడు దాని దంతాలు శరీరం లోపలికి వెళ్లి వైరస్ సోకుతుంది ఇలాంటి సమయంలో యాంటీ రేబిస్ టీకా తీసుకోవాలి. లేకుంటే ప్రాణాపాయ స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. అధికారులు వెంటనే కుక్కలను పట్టుకొని వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసి సంతానాన్ని నియంత్రించాలని, అలాగే కుక్కలకు యాంటీ రేబిస్ ఇంజక్షన్లు వేయాలని ప్రజలు సూచిస్తున్నారు.